జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అల్ఫోర్స్‌లో స్పెక్ట్రం వేడుకలు

కమాన్ చౌరస్తా, డిసెంబర్ 29 : అల్ఫోర్స్‌లో స్పెక్ట్రమ్ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. అదే విధంగా వివిధ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు.

కరీంనగర్ ఫిలిం సొసైటీ జాతీయస్థాయి గుర్తింపు

పొందడం గర్వించదగ్గ విషయం

హౌసింగ్‌బోర్డుకాలనీ, డిసెంబర్ 29 : కరీంనగర్ ఫిలిం సొసైటీకి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం గర్వించతగ్గ విషయమని శాసనమండలి సభ్యుడు మాజీ సభ్యుడు, ఫిలిం సొసైటీ సలహాదారుడు నారదాసు లక్ష్మణరావు అన్నారు. ఆయన ఆదివారం కరీంనగర్ ఫిలిం భవన్‌లో కరీంనగర్ ఫిలిం సొసైటీ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 1977 నుంచి 47 ఏండ్లుగా అప్రమతంగా కొనసాగుతున్న ఫిలిం సొసైటీ కార్యక్రమాల వెనుక అనేకమంది సామాజిక చింతనాపరుల కృషి ఉందని గుర్తుజేశారు. అంపశయ్య నవీన్ మొదలు పొన్నం రవిచంద్ర వరకు అనేకమంది కృషి ఫలితంగానే ఫిలిం సొసైటీ ముందుకు సాగుతుందని అభినందించారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ, సభ్యుల సూచన మేరకు ఫిలిం అప్రిసియేషన్ కోర్స్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే షార్ట్ ఫిలిం ప్రోత్సహించే ఉద్దేశంతో చిన్నితెర పేరున పోటీలు నిర్వహిస్తున్న విషయం గుర్తుచేశారు. రానున్న రోజుల్లో ఫిలిం సొసైటీ కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం రవిచంద్ర ఆధ్వర్యంలో ఫిలిం సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2025 సంవత్సరానికి గానూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడిగా పొన్నం రవిచంద్ర..

ఫిలిం భవన్‌లో ఈ రోజు జరిగిన 47వ సర్వసభ్య సమావేశంలో కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడిగా పొన్నం రవిచంద్ర వరుసగా ఏడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోలా రాంచంద్రారెడ్డి, సయ్యద్ ముజాఫర్, కార్యదర్శిగా కే లక్ష్మీగౌతమ్, కోశాధికారిగా చెన్న అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కొమురవెల్లి వెంకటేశం, తోడుపునూరి దశరథం, కార్యవర్గ సభ్యులుగా ఆర్ వెంకటేశ్వరరావు, గాజోజు నాగభూషణం, అన్నవరం దేవేందర్, టీ అశోక్ రావు, నార్ల చంద్రమౌళి, గోపాల్, మునిపల్లి ఫనిత, కందుకూరు అంజయ్య, రుద్ర శంకరయ్య, ఇనుగుర్తి రమేశ్, శ్రీమంతుల సదాశ్రీ, చింత సురేశ్, రాచకొండ చక్రధర్, వీ లక్ష్మణ్ కుమార్, ఓపీ రఘురాం ఎన్నికయ్యారు. సలహాదారులుగా నారదాసు లక్ష్మణరావు, జీవీ శ్యాంప్రసాద్ లాల్, మహేశ్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఇందులో ఎన్నికల అధికారులుగా ప్రముఖ జర్నలిస్టు పీఎస్ రవీంద్ర, ఫిలిం సొసైటీ సలహాదారు మహేశ్‌వ్యవహరించారు.

గౌడ సంఘం నూతన పాలకవర్గం ఏర్పాటు

రామడుగు, డిసెంబర్29 : మండలంలోని గోపాల్‌రావుపేటలో ఆదివారం నిర్వహించిన గీత పారిశ్రామిక సంఘం ఎన్నికల్లో నూతన పాలకవర్గం విజయం సాధించి కొలువుదీరింది. గీత పారిశ్రామిక సంఘంలో మొత్తం 257 మంది సభ్యులు ఉండగా, ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష పోటీకి ఇద్దరు, ఎనిమిది మంది డైరెక్టర్లకు గానూ 16 మంది పోటీకి దిగారు. ఎన్నికల్లో 247 ఓట్లు పోలుకాగా అధ్యక్షుడిగా ఏగోలపు కొమురయ్యగౌడ్ సమీప అభ్యర్థి కొండ వెంకటయ్యగౌడ్‌పై 26 ఓట్ల తేడాతో 135 ఓట్లు పొంది విజయం సాధించారు. ఎనిమిదిమంది డైరెక్టర్లలో ఏపూరి పరషురాములుగౌడ్, నేరెల్ల తిరుపతిగౌడ్, పొన్నం లింగస్వామిగౌడ్, బుర్ర గంగయ్యగౌడ్, నేరెల్ల తిరుపతిగౌడ్, కాసారపు బుచ్చిరాములుగౌడ్, ముంజ శేఖర్‌గౌడ్, తాళ్లపెల్లి మల్లయ్యగౌడ్ గెలుపొందారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పోటీలో 3 ఓట్లు, డైరెక్టర్ల పోటీలో 26 ఓట్లు చెల్లకుండా పోయాయి. కాగా, కొత్తగా విజయం సాధించిన పాలకవర్గ సభ్యులు, గౌడ సంఘం నాయకులు సంబురాలు జరుపుకున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.

NT-338986-AII

CHANGE OF NAME

Arvapalli Shobha Rani, W/o. Umapathi (old Name) H.No. 6-12-19/A, V/o. Kothapalli, Gambhiraopet Mandal, Rajanna Sircilla Dist. My Name Was Changed to ARVAPALLI SHOBHA W/o. UMAPATHI (New Name)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

వాహనాల తనిఖీ

వీణవంక, డిసెంబర్ 29: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆదివారం జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డిసెంబర్ 31ని దృష్టిలో పెట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టి మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిసెంబర్ 31న అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అతడి నేత్రాలు సజీవం

జమ్మికుంట, డిసెంబర్ 29 : పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ వైద్యుడు జీ అంకూస్(67)ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను సదాశయ ఫౌండేషన్‌కు దానం చేశారు. వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని గవర్నమెంట్ దవాఖానలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ రిటైర్డ్ అయ్యాడు. ఆదివారం ఆకస్మికంగా మృతి చెందాడు. కాగా, ఆయన కళ్లను దానం చేయాలని స్థానికుడు రమేశ్, రాంబాబు, రాజు, నరహరి, బాధిత కుటుంబ సభ్యులను ఒప్పించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో సదాశయ ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో ఎల్వీపీ ఐ బ్యాంకు టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ నేత్రాలను సేకరించారు. బాధిత కుటుంబ సభ్యులు స్వరూప, సందీప్, శిల్ప, రుతిషాను అభినందించారు.

ప్రపంచ మాదిగ దినోత్సవ వేడుకలు

మానకొండూర్, డిసెంబర్ 29: ప్రపంచ మాదిగ దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు స్థానిక అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కొండ్ర సంపత్, గసిగంటి సంపత్, కొండ్ర శంకర్, రొడ్డ అంజయ్య, రామగిరి అంజయ్య, మోదుంపల్లి బాబు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని

గంగాధర, డిసెంబర్ 29 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని సయ్యద్ హనీఫా సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ నెల 30 నుంచి జనవరి 2 వరకు వరంగల్ జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో హనీఫా పాల్గొంటుందని తెలిపారు. విద్యార్థినిని హెచ్ఎం అనితాకుమారి అభినంధించారు.

విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, డిసెంబర్ 29 : నగరపాలక సంస్థలో గతంలోనే విలీనమైన గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి విలీన డివిజన్‌కు రూ. 50 కోట్ల చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. ఆదివారం 20వ డివిజన్‌లో రూ.63 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా వందల కోట్లు నిధులు కేటాయించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. విలీన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా తమ పాలకవర్గం పని చేస్తుందన్నారు. ఆరెపల్లిలో చాలా అభివృద్ధి పనులు సీఎం అస్యూరెన్స్‌లో రూ.7 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాక కాంట్రాక్టర్లకు పేమెంట్ లేక పనులు ఆగిపోయిన పరిస్థితి ఏర్పాడిందన్నారు. జనవరి మొదటి వారంలో సీఎం అస్యూరెన్స్ అభివృద్ధి పనులు ప్రారంభం చేయడంతో అరెపల్లిలోని అన్ని అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. మొదటగా డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేసి సీసీ రోడ్లు వేస్తామన్నారు. అమృత్ 2 లో మంచినీటి సరఫరా పైపులైన్ పనులు ప్రారంభం చేశామని పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. 4 నెలల్లో ఆరెపల్లి ప్రాంతంలోని ప్రతి వీధికి తాగునీటి పైపులైన్ వేసి, డ్రైనేజీ నెట్ వర్క్‌ను కూడా పూర్తి చేస్తామన్నారు. దశల వారీగా ఈ ప్రాంతంలో సీసీ రోడ్లు దశల వారీగా పూర్తి చేస్తామని తెలిపారు. గతంలో విలీనం చేసిన 8 గ్రామాల డివిజన్ల రూ.50 కోట్ల చొప్పున నిధులు కేటాయించి అభివృద్ధి చేసి కొత్త ప్రతిపాదనపై ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆ దిశగా ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తుల రాజేశ్వరిబాలయ్య, జంగిల్ సాగర్, డివిజన్ ప్రజలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సిద్ధార్థలో అట్టహాసంగా క్విజోన్ - 2024

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మేయర్

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 29 : జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్‌లోని ఐవీవై సీబీఎస్‌ఈ పాఠశాలలో సిద్ధార్థ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దాసరి నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం జిల్లా స్థాయి క్విజోన్ – 2024 ప్రిలిమినరీ పరీక్షను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీకి ప్రిలిమినరీ రౌండ్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మేయర్ యాదగిరి సునీల్‌రావు ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేటర్ జెంగిలి సాగర్, ఐవీవై పాఠశాల చైర్మన్ పసుల మహేశ్, సిద్ధార్థ పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి హాజరై పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందన్నారు. పోటీ పరీక్షలకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ఈ ప్రిలిమినరీ రౌండు నుంచి ఫైనల్ రౌండుకు 8 గ్రూపులను ఎంపిక చేసి, అందులో ఎంపికైన మూడు గ్రూపులకు వరుసగా నగదు బహుమతులు అందజేశారు.

మార్కెట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

కార్పొరేషన్, డిసెంబర్ 29 : నగరంలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం నగరం లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలోని సమీకృత మార్కెట్ అభివృద్ధి పనులను, అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్ ఎంక్రోజ్ మెంట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫుట్ పాత్‌లను ఆక్రమించడం ద్వారా ట్రాఫిక్‌నకు చాలా ఇబ్బందులు కలగడంతో వాటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేసే వారికి నగరపాలక సంస్థ నిర్మాణం చేసిన ఫుట్ పాత్‌లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. మరో వైపు సమీకృత మార్కెట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి, త్వరగా ప్రారంభం చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చొప్పదండి, డిసెంబర్ 29: మండలంలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92లో పదో తరగతి పూర్తి చేసిన, పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుర్మాచలం వెంకటరంగయ్య, ఉపాధ్యాయులు విష్ణు ప్రకాశ్, అశోక్ రెడ్డి, రంగాచార్యులు హాజరయ్యారు. కాగా, పూర్వ విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. తమ గురువులు నేర్పిన బోధన తమకు ఆదర్శంగా నిలిచిందని, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను కొనియాడారు. అనంతరం ఆ నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్‌లో జాబ్స్ సాధించిన అభ్యర్థులకు సన్మానం

మాట్లాడుతున్న బండి సంజయ్

విద్యానగర్, డిసెంబర్ 29: సంక్రాంతి లోగా 'ఫీజు రీయింబర్స్ మెంట్' మొత్తాన్ని చెల్లించాలని, లేదంటే ఆందోళనలు తీవ్రం చేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. 'దీన్ దయాళ్ కోచింగ్ సెంటర్' పేరిట తాను నిర్వహించిన కోచింగ్ సెంటర్‌లో చదువుకుని ఉద్యోగాలు పొందిన పలువురు అభ్యర్థులను ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సన్మానించారు. అభినందించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. 25 వేల కొలువులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి, 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు గప్పాలు కొడుతున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకునే దుస్థితి రావడం బాధాకరమన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని, నిరుద్యోగులకు రూ.4 వేల భ్రుతి ఇస్తామని మాట తప్పిందని, ఈ లెక్కన ఒక్కో నిరుద్యోగికి రూ.48 వేలు బకాయి పడిందన్నారు. వెంటనే ఆ బకాయిలు ఇవ్వాలని, 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

పోరాటాల తోనే ఎస్సీ వర్గీకరణ

తెలంగాణక్. డిసెంబర్ 29: పోరాటాలతో ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే అరపల్లి మోహన్ పేర్కొన్నారు. ప్రపంచ మాదిగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ 30 ఏండ్లు పోరాట ఫలితంగా నే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వర్గీకరణ అమలుకు చర్యలు చేపడుతుందన్నారు. గొర్రె రాజయ్య మాదిగ, కవంపల్లి రాములు మాదిగ, సముద్రాల అజయ్ మాదిగ, గోషిక శంకర్ మాదిగ, వడ్లూరు లచ్చన్న మాదిగ, సంపత్ అశోక్ మాదిగ, దేవేందర్, సుద్దాల లక్ష్మణ్, ఉప్పరి రామస్వామి, కొమ్ముల రాజమల్లు, గజ్జల ఆనందరావు, మల్లేశం, నక్క లక్ష్మణ్, చొప్పదండి సత్యం, నీరుకుల్లా అనిల్, కొండా స్వరూప, చంద్రయ్య, అనిల్ కుమార్, కాశిపాక అశోక్, గంగాధర కుమారస్వామి, వినోద్, నారాయణ శంకర్, సత్యనారాయణ, సంతోష్, భూమయ్య, ఎల్లయ్య, వడ్లూరి చంద్రయ్య, జనగం రాజయ్య తదితరులున్నారు.

విద్యార్థులను అభినందించిన వీసీ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 29 : జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల అటానమస్‌లో ఎన్ఎస్ఎస్ వలంటీర్ జీ రుచితను శాతావాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ యూ ఉమేశ్ కుమార్ అభినందించారు. ఢిల్లీలోని ఎర్రకోటలో 26 జనవరి 2025న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైందని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ తెలిపారు. రాష్ట్రం నుంచి ఎంపికైన ఎనిమిది మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లలో జీ రుచిత ఒకరు, శాతావాహన యూనివర్సిటీ నుంచి ఎంపికైన ఒకే ఒక్క మహిళా ఎన్ఎస్ఎస్ వలంటీర్ అని పేర్కొన్నారు. రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ జనవరి 1న మొదలై జనవరి 31 వరకు జరుగుతుందని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల తదనంతరం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో జరిగే తేనీటి విందులో పాల్గొనే అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఇంతటి గొప్ప అవకాశం వచ్చిన జీ రుచితను శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ యూ ఉమేశ్ కుమార్ రుచితను శాలువాతో సన్మానించి, అభినందించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బీ ఎలిజబెత్ రాణి, డాక్టర్ కే అర్జున్, డాక్టర్ రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ బీ రాజేశం పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో స్కాలర్ షిప్ పరీక్ష

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 29 : జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా వంద శాతం వరకు ఫీజు రాయితీతో కూడిన విద్య, బహుమతులను అందించడానికి ఐఐటీ–జేఈఈ, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ఎం రమేశ్ రెడ్డి తెలిపారు. ప్రతిభ, ఆర్థిక స్థోమత సరిగా లేని పేద విద్యార్థులకు ఐఐటీ–జేఈఈ మెయిన్స్, నీట్ ఎఫ్సెట్ శిక్షణతో పాటు ఇంటర్ విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించాలని మంచి ఉద్దేశంతో శ్రీచైతన్య విద్యాసంస్థల ద్వారా స్కాలర్ షిప్ టెస్ట్ ఎనిమిదేళ్లుగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షకు 2403 మంది విద్యార్థులు హాజరయ్యారు కాగా, ప్రతిభా మార్కుల ఆధారంగా 100 శాతం వరకు ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు చెప్పారు. దీనిలో మొదటి బహుమతి ల్యాప్ టాప్, 2, 3, 4, 5 బహుమతులకు టాబ్స్, రివార్డులు అందజేస్తామన్నారు. ఈ స్కాలర్ షిప్ టెస్టు విజయవంతం చేయడానికి కృషి చేసిన అధ్యాపకులకు, అధ్యాపకేతర బృందానికి అభినందనలు తెలిపారు. శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

చొప్పదండి, డిసెంబర్ 29 : ఒంటరితనం భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన చొప్పదండిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన సుంకేపల్లి శంకరమ్మ (51)కి, కొడుకు, కూతురు ఇద్దరికి వివాహాలు కాగా, కొడుకు కరీంనగర్‌లో ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. కూతురు గోదావరిఖనిలో ఉంటుంది. మృతురాలి భర్త శంకరయ్య కూడా కరీంనగర్‌లో కొడుకు వద్ద ఉంటూ ఒక హాస్టల్లో వాచ్మెన్‌గా పనిచేస్తున్నాడు. శంకరమ్మ ఒక్కతే చొప్పదండిలో ఉంటుంది. ఒంటరితనంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తోడవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం ఇంటికి తన కొడుకు సంతోష్ అతడి బావమరిది రాజ్ కుమార్ వచ్చి చూడగా, ఇంట్లో తలుపులు మూసి ఉండడంతో తన తల్లిని ఎంత పిలిచినా కూడా తలుపులు తీయకపోయేసరికి అనుమానంతో కిటికీలోండి చూడగా, ఆత్మహత్య చేసుకున్న తన తల్లిని చూసి పోలీసులకు సమాచారం అందజేశాడు. సంఘటనపై మృతురాలి కొడుకు సుంకేపల్లి సందీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై హత్యాయత్నం

రాంనగర్, డిసెంబర్ 29 : నగరంలోని ముకరంపుర ప్రాంతంలో ఓ ఇంట్లో కుటుంబసభ్యుల మధ్య జరిగిన గొడవ హత్యాయత్నానికి దారి తీసింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మకరంపురలోని కలెక్టరేట్ సమీపంలో ఆదివారం హత్యాయత్నం జరిగిందని సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్లగా, ఎండీ సోహెబ్(23) గాయపడి ఉండడంతో హుటహుటిన దవాఖానకు తరలించారు. కుటుంబసభ్యుల మధ్య జరిగిన వివాదంలో పరస్పరం దాడి చేసుకోగా, ఓ వ్యక్తి కత్తితో దాడి చేయగా, సోహెబ్ ఛాతిపై, తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు చికిత్స కోసం దవాఖానకు తరలించి, పంచనామా నిర్వహించారు. కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు వన్ టౌన్ సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి

గంగాధర, డిసెంబర్ 29 : బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం గంగాధర మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఐతుపల్లికి చెందిన ఆకుల గంగయ్య(70) ఆదివారం స్వగ్రామానికి రావడానికి కరీంనగర్‌లో బస్సు ఎక్కాడు. బస్సులో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యంలో గంగాధర మండలం మధురానగర్ వద్ద గుండెపోటు రావడంతో బస్సులోనే మృతి చెందాడు. గమనించిన ప్రయాణికులు డ్రైవర్‌కు తెలుపగా, 108కు కాల్ చేసి, బస్సును గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిలిపాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే

శంకరపట్నం, డిసెంబర్ 29: ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిబంధనల మేరకే పక్కాగా నిర్వహిస్తున్నామని తహసీల్దార్ బత్తుల భాస్కర్ అన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేసి, వివరాలను అప్‌లోడ్ చేయనున్నట్లు తహసీల్దార్ వెల్లడించారు. సర్వేలో ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

తిమ్మాపూర్,డిసెంబర్29: ఎల్ ఎండీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కుమ్మరపల్లికి చెందిన డీ శేఖర్, ఓ యువతితో కలిసి ఆదివారం బైక్‌పై హైదరాబాద్ వైపు వెళ్తుండగా, ఎల్ఎండీ వద్ద బైక్ అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో వారికి గాయాలయ్యాయి. స్థానికులు 108లో కరీంనగర్ దవాఖానకు తరలిం చారు.

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 29: పట్టణ శివారు కేసీ క్యాంపు సమీపంలో టాటా ఏస్ వాహనం, బైక్ ఎదురెదురుగా ఢీకొనగా ఇద్దరు యువకులకు తీవ్రగాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వరంగల్– కరీంనగర్ ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వస్తున్న టాటా ఎస్ వాహనం, బైక్ ఢీకొన్న ఘటనలో శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరవేని శ్రీనివాస్, ముద్రకొండ సతీష్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ బీసీ ఐక్య వేదిక నాయకులు

సావిత్రీబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలి

హౌసింగ్‌బోర్డుకాలనీ/తెలంగాణ చౌక్, డిసెంబర్ 29: మహిళా హక్కుల సాధన కోసం పోరాటాలు చేసిన సావిత్రీబాయి పూలే జయంతిని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపు నిచ్చారు. నిజామాబాద్ పట్టణంలో తన నివాసంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ బీసీ ఐక్య వేదిక సంఘాల రాష్ట్ర నాయకుడు గుంజ పడుగు హరిప్రసాద్ నాయకుడు నిఖిల్ రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సమస్యలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీసీలకు బీఆర్ఎస్ పాలనలోనే న్యాయం జరిగిందన్నారు. బీసీ అభ్యున్నతి కోసం మహిళలకు విద్యను అందించాలని ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని బీసీ మహిళను చైతన్య పరచడం కోసం జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రి బాయి పూలే జయంతిని ఉమ్మడి జిల్లా నుంచి అధిక సంఖ్యలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

తిమ్మాపూర్ రూరల్,డిసెంబర్ 29: మండలంలోని ఎల్ఎండీ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కే సంధ్య, డైట్ కాలేజీ విద్యార్థి జయశ్రీ వరంగల్‌లో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యారని పీడీ బన్సీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఎండీ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, డైట్ ప్రిన్సిపాల్ మొండయ్యవిద్యార్థులను అభినందించారు.

తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా చెల్పూర్ వాసి

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 29 : తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా చెల్పూర్ గ్రామానికి చెందిన పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్రాధ్యక్షుడు మునగాల మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లోని తోట రాములు ఫంక్షన్ హాల్‌లో కౌన్సిల్ సమావేశం, అనంతరం కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ముందుంచేలా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో చోరీ

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 29 : హుజూరాబాద్ మున్సిపల్ పరిధి దమ్మక్కపేట గ్రామంలోని పోచమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు ఆలయ నిర్వాహణ చూసుకునే రామారపు భద్రయ్య తెలిపారు. శనివారం ఉదయం శుభ్రం చేసేందుకు ఆలయానికి రాగా, గుడి తాళం పగలగొట్టి ఉందని తెలిపారు. సుమారు రూ. లక్ష 50 వేల విలువ గల ఇత్తడి దీపం కుదురు, ఇత్తడి గంట, అమ్మవారి పుస్తెల తాడు చోరీ అయినట్టు ఆయన తెలిపారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక

కరీంనగర్ రూరల్: డిసెంబర్ 29: కరీంనగర్ పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు రసవతరంగా జరిగాయి. ఆదివారం కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామ శివారులోని బైపాస్‌లో పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు, ఆదివారం కరీంనగర్ పట్టణ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగాయి. మొత్తం 224 మంది ఓటర్లకు గాను 211 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. సాయంత్రం జరిగిన ఓట్ల లెక్కింపులో కరీంనగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారి నిర్వహించారు. నగర అధ్యక్షుడిగా పోటీ పడిన అభ్యర్థులలో రేగొండ కిషన్ 113 ఓట్లు సాధించగా, తోట సత్యనారాయణ కేవలం 99 ఓట్లు సాధించారు, ఇద్దరి మధ్య పోటీ రసవత్తరంగా మారింది. తోట సత్యనారాయణపై 14 ఓట్ల మెజార్టీతో రేకొండ కిషన్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్ సలీమ్ సాజిద్, షేక్ రహిమొద్దీన్ పైన 137 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా ఖాజా యూసుపొద్దీన్, షేక్ సర్వర్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా మిన్‌హాజొద్దీన్ జాయింట్ సెక్రటరీలుగా మతీన్ బిన్ ఆలీ, మీర్జా వసి ఉల్లాబేగ్, కనకరాజు గెలుపొందినట్లు ఎన్నికల అధికారి మధుసూదన్‌రావు తెలిపారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు క్రీడాకారుల ప్రతిభ

కొత్తపల్లి, డిసెంబర్ 29 : తెలంగాణ రాష్ట్రస్థాయి సీఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర జట్టు క్రీడాకారులు కాంస్య పతకం సాధించినట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి 29 వరకు హనుమకొండలో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి జిల్లా బాలుర జట్టు క్రీడాకారులు ప్రతిభ చూపారు. కాగా, వారిని పలు క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.